
3

## మంత్రి ఎర్రబెల్లి నామినేషన్..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 07, నవంబర్ 2023 పేజీలు: 04

### హాట్ హాట్‌గా అచ్చంపేట

# పాలిటిక్స్

## బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్యే గట్టి పోటీ

- చాపకింద నీరులా బీజేపీ విస్తృత ప్రచారం
- ఇరుపార్టీ వర్గాల నేతలు గెలుపు ఓటములపై ఎత్తులకు పై ఎత్తులు
- అచ్చంపేట గడ్డపై ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధిస్తానంటున్న ఎమ్మెల్యే గువ్వల
- వరుస ఓటమిలతో మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణకు సానుభూతి
- ఇప్పటికే బీఆర్ఎస్ అగ్రనేతలు కాంగ్రెస్‌లో చేరికలు
- మరోవైపు బీజేపీ విస్తృత ప్రచారం
- ప్రచార స్పీడ్ పెంచిన బీఎస్పీ పార్టీ






ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ నవంబర్ 6:

అచ్చంపేట నియోజకవర్గ రాజకీయాలు ఎన్నికలు దగ్గరికి వచ్చే కొద్దీ రోజురోజుకు హాట్ హాట్ గా కొనసాగనున్నాయి. గెలుపు ఓటమిల పై బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, మరో పక్క బీఎస్పీ పార్టీ నేతలు ఎవరికి వారే అన్న విధంగా అచ్చంపేట గడ్డపై జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అచ్చంపేట గడ్డపై గత రెండు పర్యాయంగా బిఆర్ఎస్ పార్టీ విజయ కేతనం ఎగురవేసింది. ముచ్చటగా మూడోసారి అచ్చంపేట గడ్డపై హ్యాట్రిక్స్ సాధించి సీఎం కేసీఆర్‌కు బ్రహ్మాండమైన కానుక ఇస్తానని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ ఎన్నికల్లో గెలిచేందుకు అనేక ఊహాత్మకమైన ప్రణాళికలు సిద్ధం చేస్తూ, గెలుపే తమ ధ్యేయంగా ప్రజల దగ్గరికి వెళ్తూ ముందుకు వెళ్తున్నారు. మరోపక్క నియోజకవర్గంలోని చాప కింద నీరుల పల్లె పల్లె తిరుగుతూ బిజెపి పార్టీ నుండి అసెంబ్లీ అభ్యర్థి గా ఎన్నికైన దేవని సతీష్ మాదిగ కాషాయపు జెండా ఎగరవేసేందుకు గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ గడప గడప తిరుగుతూ ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ అచ్చంపేట గడ్డపై ద్విముఖ పోటీ ఉండగా, బిజెపి ఏదేమైనా అచ్చంపేట గడ్డపై కాషాయపు జెండా ఎగురవేసి చరిత్రను తిరగరాస్తామని బిజెపి నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మిగతా 2లో..

### మాటకు కట్టుబడని కాంగ్రెస్ నేతలు

# ఓట్లు ఎలా అడుగుతారు?



- మామిళ్ళపల్లిలో బీఆర్ఎస్ జోరు ప్రచారం
- గ్రామంలో ఎమ్మెల్యే గువ్వలకు బ్రహ్మరథం పలుకుతూ స్వాగతించారు
- శ్రీ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు చేసిన విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ నవంబర్ 6:



కర్ణాటకలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడిగే హక్కు ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. అచ్చంపేట నియోజకవర్గం లోని ఉప్పునుంతల మండల పరిధిలో ఉన్న మామిళ్ళపల్లి గ్రామంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు సోమవారం అడుగున బ్రహ్మరథం పలుకుతూ ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయం లో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రత్యేక పూజలు చేశారు. తధానంతరం మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. ప్రతిపక్ష నాయకులు ప్రజలకు సేవ చేస్తున్నామని చెబుతూ ప్రజా ఆరోగ్యంతో మిగతా 3లో..

# హాట్ హాట్‌గా అచ్చంపేట పొలిటిక్స్




(మొదటిపేజీ తరువాయి..)

అదేవిధంగా మరోపక్క బహుజన సమాజ్వాది పార్టీ ఇన్చార్జి నాగర్జున ఈ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు అనేకంగా ఉన్నారని వారి అభివృద్ధి కోసం రాష్ట్ర అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల ప్రకారం డిఎస్పి పార్టీ అచ్చంపేట గడ్డపై నీలిరంగు జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నాడు. ఏదేమైనా ఈ ఎన్నికల్లో అచ్చంపేట రాజకీయాలు హాట్ హాట్ గా కొనసాగుతున్నాయి. గతంలో చూసిన ఎన్నికల కంటే ప్రస్తుతం రానున్న ఎన్నికల్లో ఏ పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపుతారో తెలియని పరిస్థితి ఉందని పలువురు మేధావులు, ప్రజలు, విద్యావంతులు, కుల సంఘాల నేతలు, ఉద్యోగ సంఘాలు, సంబండ వర్గాల ప్రజలు అంటున్నారు.











## అచ్చంపేట గడ్డపై ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధిస్తా..

అచ్చంపేట గడ్డపై ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించుటకు ఎమ్మెల్యే గువ్వల అనేక ఊహాత్మకమైన ప్రణాళికలతో ప్రజల్లోకి దూసుకు వెళ్తున్నారు. గడిచిన 9 ఏళ్ల లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరస్తు, భవిష్యత్తు ప్రణాళిక ఎలా ఉండబోతుందా అనే విషయం చెబుతూ నియోజకవర్గ ప్రజల మన్ననాలు పొందుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు గ్రామ, గ్రామంలో పర్యటించి సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి కులం కుశంగా ప్రజలకు వివరించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు క్షేత్రస్థాయిలో సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. ప్రతి గ్రామం, ప్రతి తండాలలో ఏ ప్రభుత్వాలు అభివృద్ధి చేయని విధంగా సిసి రోడ్లు, డ్రైనేజీలు, అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందని బిఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులను ఆదరించి మరోసారి మీ అమూల్యమైన ఓటు హక్కును కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటరు మహాశయులను కోరుతున్నారు. ముఖ్యంగా టిఆర్ఎస్ పార్టీలో కొంతమంది అగ్ర నేతలు వాటిని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. తిన్నింట్లో వాసాలు లెక్కపెట్టినట్లుగా పార్టీని విడిపోతే మాకు ఎలాంటి నష్టం లేదని బాలరాజ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని, నా ప్రాంత ప్రజలు ఆదరిస్తూ పార్టీని గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అచ్చంపేట గడ్డపై హ్యాట్రిక్ సాధించి చరిత్ర తిరగరాస్తామన్నారు.




## ప్రజలు మార్పు కోరుకుంటున్నారు: చిక్కుడు వంశీకృష్ణ (జిల్లా డీసీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు)

తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత మా బ్రతుకులు మారుతాయని తెలంగాణ ప్రజానీకం లో ఉన్న ప్రతి ఒక్కరు కలలు కన్నారు కానీ, ఆ కలలు కలలుగానే మిగిలిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాడు కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి పథకాలే గ్రామాలలో పట్టణాల్లో కనిపిస్తున్నాయని, బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వలసల బాట ఇంకా అధికం అయ్యావని తెలిపారు. రెండు పర్యాయాలుగా బీఆర్ఎస్ పార్టీ గెలిచి ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేసి%శీ%దన్నారు. ప్రజలు విసుకు చెందే వేసారి మార్పు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. వరుస హ్యాట్రిక్ ఓటమిలతో పార్టీని నమ్ముకుని ముందుకు వెళుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ పై నియోజకవర్గ ప్రజలు సానుభూతి వ్యక్తం పరుస్తున్నారు. అటు రాష్ట్రంలో ఇటు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ధీమా వ్యక్తం చేస్తున్నాడు. బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి బడా నాయకులు రావడం పట్ల కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరిందని పార్టీ అగ్ర నేతలు అంటున్నారు. అచ్చంపేట నియోజకవర్గం లో వలసవాది చేతిలో అంత ఆగమైపోయిందని, స్థానిక నేతనే గెలిపించుకుంటే నియోజకవర్గ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ధీమతో ఆయా గ్రామాలలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లోకి చేరుతున్నారు.

## చాపకింద నీరులా గ్రామాల్లో బీజేపీ విస్తృత ప్రచారం..

నియోజకవర్గంలో పల్లె పల్లె, గ్రామ గ్రామం బిజెపి నేతలు విస్తృతంగా పర్యటిస్తూ చాప కింద నీరుల బిజెపి పార్టీని రోజురోజుకు బలోపేతం చేస్తూ అచ్చంపేట గడ్డపై కాషాయపు జెండా ఎగరవేయడానికి ఆ పార్టీ నేతలు సిద్ధంగా ముందుకు వెళ్తున్నారు. బిజెపి పార్టీ అభ్యర్థిగా దేవని సతీష్ మాదిగ కు నియోజకవర్గంలో కొంతవరకు బాధపట్టు నిలబెట్టుకున్నాడు. గత రెండు మూడు సంవత్సరాల నుండి దేవని సతీష్ మాదిగ నియోజకవర్గంలో పాగా వేసి అన్ని వర్గాల ప్రజలకు దగ్గరవుతూ ప్రజల మందనాలు గెలుచుకుంటున్నారు. తన క్యాడర్ ఎక్కడ వెనకడుగు వేయకుండా చాప కింద నీరుల విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తూ ముందుకు వెళ్తున్నారు. అచ్చంపేట గడ్డ పై ద్విముఖ పోటీ కొనసాగుతున్నప్పటికీ బరిలో మేము ఉండి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు డీ అంటే డీ అన్న విధంగా ప్రచారం కొనసాగిస్తూ అచ్చంపేట గడ్డపై కాషాయపు జెండా ఎగరవేసి చరిత్ర తిరగరాసే విధంగా బిజెపి నాయకులు ముందుకు వెళ్తున్నారు.

## బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి బీఎస్పీ ముమ్మర ప్రచారం..

ఏది ఏమైనప్పటికీ అచ్చంపేట నియోజకవర్గంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా నాగర్జున నియమితులు కావడం జరిగింది. బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరూ గత ప్రభుత్వాల వైఖరి నచ్చక కొత్త ప్రభుత్వం వస్తే ఇంకా బాగుంటుందని ప్రజలు ఎదురుచూస్తున్నారని బిఎస్పి ఇన్చార్జి నాగర్జున అన్నారు. మార్పు కోరుకోవడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అచ్చంపేట గడ్డపై నీలిరంగు జెండా ఎగర వేయడం ఖాయమని అదేవిధంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి అవ్వడం తధ్యమన్నారు.

అచ్చంపేట రాజకీయాలు ఈ ఎన్నికల్లో హోర్టహోర్టగా కొనసాగబోతున్నాయి. అచ్చంపేట గడ్డపై విజయకేతనం ఎగరవేయడానికి ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తూ, నియోజకవర్గ ప్రజల్లోకి ప్రచారం కొరకు వెళ్తున్నారు. నేరుగా ఓటరు మహాశయుల దగ్గరికి వెళ్లి డాక్టర్ బాబాసాహెబ్ కల్పించిన మీ అమూల్యమైన ఓటు హక్కులు వినియోగించుకొని మమ్మల్ని ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని ఎవరికి వారే నియోజకవర్గంలో విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈనెల 30వ తేదీన ఎన్నికలు ఉండగా, వచ్చేనెల డిసెంబర్ మూడో తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఏది ఏమైనా మరో 28 రోజులు వేచి చూస్తే అచ్చంపేట ప్రజలు ఎవరికి ఓటు వేసి గెలిపిస్తారు వేచి చూడవలసిందే.

## మాటకు కట్టుబడని కాంగ్రెస్ నేతలు

# ఓట్లు ఎలా అడుగుతారు?

(మొదటిపేజీ తరువాయి..)

దందా చేస్తూ కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని విమర్శించారు. ఉప్పునుంతల మండలంలో ఉన్న నాయకులు ఇసుక మాఫియా ద్వారా ప్రజలను మోసం చేస్తూన్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాలలో ఉండి ప్రజాసేవ చేసే నాయకుడినే ఎన్నుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి మరోసారి మన సత్తా చాటుదామని ఓటర్ మహాశయులకు పిలుపునిచ్చారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో అచ్చంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న నన్ను మరోసారి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటేయండి - గులాబీ జెండా ను గెలిపించండి అన్నారు. ప్రజా నాయకుడిని ఎన్నుకోవాలని నినదించారు. గులాబీ శ్రేణులు సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారని, హ్యాట్రిక్ విజయంతో



గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు, పిఎసిఎస్ ఛైర్మెన్ సత్తు భూపాల్ రావు, పాలశీతలీకరణ ఛైర్మెన్ కట్టా గోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కల్పన పరమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శంకర్, నాయకులు రామస్వామి గౌడ్, దామోదర్, ఖాజా ఎంపీటీసీ రామ లక్ష్మమ్మ, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఎర్రబెల్లి నామినేషన్

**పాలకుర్తి (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 06:** బీఆర్ఎస్ అభ్యర్థి,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ దాఖలు చేశారు. పాలకుర్తిలోని తహశీల్దార్ కార్యాలయంలో మొదటి సెట్ నామినేషన్ సమర్పించారు. అంతకుముందు సోమేశ్వర శ్రీ లక్ష్మినరసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయన.. పట్టణంలో భారీ ర్యాలీ తీశారు. కార్యర్తలు, అభిమానులతో కలిసి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 1994 నుంచి వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వస్తున్నారు. 1994లో తొలిసారి వర్ధన్నపేట నుంచి గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టారు. 1999, 2004లో కూడా అదే నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అయితే 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో వర్ధన్నపేట ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానంగా మారింది. అప్పటివరకు ఉన్న చెన్నూరు నియోజకవర్గం పాలకుర్తిగా అవతరించింది. 2009 సాధారణ ఎన్నికల్లో దయాకర్ రావు పాలకుర్తి నుంచి పోటీ చేసి నాలుగోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014, 2018లో కూడా పాలకుర్తి నుంచి విజయం సాధించారు.

## ఉప్పల్ గడ్డ బండారి లక్ష్మారెడ్డి అడ్డా

- నాచారం డివిజన్ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి

**ఉప్పల్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 6:** ఇంటింటి ప్రచారంలో భాగంగా నాచారం ఆరో డివిజన్లో బిఆర్ఎస్ నాచారం డివిజన్ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో 219 ,223,224 బూతులలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ



పథకాలను మరియు మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో నాయకులు మక్తల శేఖర్ గౌడ్ కిషన్ నాయక్ యాదగిరి కొత్త హరీష్ గౌడ్ శ్రీనివాస్ నాయక్ విజయ్ శ్రీనువాసు వినయ్ వెంకటేష్ మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీకటాయపాలెంలో గడపగడపకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు

- ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 06:** మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను చీకటయపాలెం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దుండి వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షులు దుండి వీరన్న మాట్లాడుతూ,ఆరు గ్యారంటీలను ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కంకణబద్దులు కావాలన్నారు.మన ఎమ్మెల్యే అభ్యర్థి అయిన అనుమాండ్ల ఝాన్సీ యశస్విని రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నాల ధనుంజయ్,మహిళా అధ్యక్షురాలు వేల్పుగొండ శోభ, ఉపాధ్యక్షురాలు బొలగాని ఊర్మిళ, యూత్ అధ్యక్షులు గజ్జి మహేష్,యూత్ ప్రధాన కార్యదర్శి కొండ అనిల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుగొండ చిన్న వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి రామచంద్రయ్య, వెలికట్టె యాకయ్య, పసుపులేటి సోమయ్య, తండ రవి, ఓరుగంటి వెంకన్న,తండ యాకయ్య, పొడి శెట్టి మల్లయ్య, వెంకటరత్నం, మురళి, ఐలయ్య, మహేందర్, ముత్తయ్య, నిమ్మల ఐలయ్య, లతీఫ్, ఇమ్ములు, చంటి మురళి తదితరులు పాల్గొన్నారు.



## గువ్వలను చిత్తుచిత్తుగా

# ఓడించాలి

- బంజారాలకు మాయమాటలు చెప్పిన ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పి తీరాలి
- బంజారా సమస్యలపై వెళ్తే చిన్నచూపు చూడడమా..
- బంజారాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం..
- అచ్చంపేట నియోజకవర్గ స్థాయి బంజారా ఆత్మీయ సమ్మేళనం

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేష్ నవంబర్ 6:**

రానున్న ఎన్నికల్లో స్థానిక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అచ్చంపేట నియోజకవర్గం నుండి గిరిజనుల ఓటు ద్వారా చిత్తుచిత్తుగా ఓడించి వలసవాదిని తరిమికొట్టాలని అచ్చం పేట జెడ్పిటిసి, కాంగ్రెస్ నాయకులు మంత్రియా నాయక్ అన్నారు. అచ్చంపేట పట్టణంలో సోమవారం తలపెట్టిన గిరిజనుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజనులను ఉద్దేశించి వంశీకృష్ణ మాట్లాడుతూ.... అచ్చంపేట నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతమైన తండాలలో గిరిజనులు ఎదుర్కొంటున్న పోడు భూముల పట్టాల పంపిణీలో ఎంతోమందికి అవినీతి జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 అమలుకు నోచుకోగా ఏజెన్సీ మండలాల్లో స్థానిక బంజారా నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధ్యాయ, గిరిజన నిరుద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పని చేసే ఉద్యోగ ఉపాధ్యాయులు, స్థానికతను కోల్పోయి తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ పడరాన్ని పాట్లు పడుతున్నారని అన్నారు. గిరిజనులకు జరుగుతున్నటువంటి సమస్యలను బాలరాజు దృష్టికి తీసుకువెళ్తే ఎవరికో ఫోన్ చేసి మాట్లాడుతున్నట్టుగా నటిస్తారని విమర్శించారు. ఎమ్మెల్యే నైజాం ప్రజలను తిట్టడం, కొట్టడం, బూతులు మాట్లాడడం తప్ప బంజారా ప్రజల అభివృద్ధికి ఏనాడు దోహదపడలేదని విమర్శించారు. వలసవాది అయిన నాయకున్ని మీ ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పి తీరాలన్నారు. నియోజకవర్గంలోని బంజారా మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ ఉపాధ్యాయులు, గిరిజన నిరుద్యోగులు, ప్రతి ఒక్కరు ఆలోచించి రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడ్వకేట్ రాజేందర్, బంజారా నేతలు, పార్టీ కార్యకర్తలు, యువకులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

